మహిళ అదృశ్యం

అంజనమ్మ

మలక్‌పేట, జనవరి 16: చికిత్స నిమిత్తం వచ్చిన మహిళ అదృశ్యమైన ఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని కృతిక దవాఖానలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వనపర్తి జిల్లా గోపాల్‌పేట్ మండలానికి చెందిన ఆటో డ్రైవర్ వల్లెపు వీరబాబు తన భార్య సువర్ణ అనారోగ్యానికి గురవటంతో ఈ నెల 11న చికిత్స నిమిత్తం మలక్‌పేటలోని కృతిక దవాఖానలో అడ్మిట్‌చేసి తోడుగా ఆమె అక్క అంజనమ్మను ఉంచాడు. ఐదు రోజుల పాటు దవాఖానలోనే సువర్ణకు తోడుగా ఉన్న అంజనమ్మ ఈ నెల 15న ఉదయం 11 గంటలకు దవాఖాన నుంచి వెళ్లిపోయింది. సువర్ణ ఈ విషయాన్ని తన భర్త వీరబాబుకు తెలిపింది. దీంతో అతడు దవాఖానా పరిసరాలతోపాటు అన్ని చోట్ల వెతికాడు. ఆచూకీ లభించకపోవటంతో మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసినవారు 8712661267 నంబర్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

హైకోర్టు న్యాయమూర్తికి శుభాకాంక్షలు

కాప్రా,జనవరి 16 : తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా సిఫారసు కాబడిన నందికొండ నర్సింగరావును పలువురు రజకసంఘాల నేతలు సికింద్రాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారిలో రజక ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బర్లపాటి జయరాం, ఏపీ టూరిజం కార్పొరేషన్ ఎక్స్ డైరెక్టర్ జయన్న, సంపత్, కుమారస్వామి (ఏఎస్‌రావు నగర్ బీఆర్ఎస్ నేత), శ్రీనివాస్, అరవింద్ ఉన్నారు.

కొత్త రేషన్ కార్డులకు సర్వే షురూ

అంబర్‌పేట, జనవరి 16 : కొత్త రేషన్ కార్డుల కోసం సర్వే ప్రారంభమైంది. సివిల్ సప్లయ్ అంబర్‌పేట సర్కిల్ పరిధిలో మొత్తం 2,885 దరఖాస్తులు ఉన్నాయి. వీటి సర్వేను గురువారం ప్రారంభించారు. ఈ నెల 21వ తేదీ వరకు సర్వే కొనసాగనుంది. సర్కిల్ పరిధిలోని హిమాయత్‌నగర్, కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట తదితర డివిజన్లలో ఈ సర్వే సాగుతున్నది. ప్రతి వార్డులో మూడు టీమ్‌లు ఈ సర్వే చేస్తున్నాయి. ఒక్కో టీమ్‌లో జీహెచ్ఎంసీ నుంచి ఒకరు, రెవెన్యూ నుంచి ఒకరు, సివిల్ సప్లయ్ నుంచి ఒకరు చొప్పున సిబ్బంది సర్వేలో పాల్గొంటున్నారని ఏఎస్‌వో దీప్తి తెలిపారు. అయితే దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత కులగణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జీహెచ్ఎంసీ కమిషనర్‌కు పంపిస్తామన్నారు. ముసాయిదా జాబితాను వార్డులో ప్రదర్శించి, చర్చించిన తర్వాత ఆమోదం లభించనుంది. ఆహార భద్రత కార్డులో సభ్యుల చేర్పులు, మార్పులు జరగనున్నాయి.

పెండింగ్ పనులు పూర్తి చేయండి

జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

సైదాబాద్, జనవరి 16 : పెండింగ్ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తయ్యేట్లుగా చర్యలు తీసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. గురువారం పాతబస్తీ ఫంజేషాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్లలో వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా చేయడంతో పాటు పనుల్లో నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలన్నారు. పాత మలక్‌పేట డివిజన్‌లో నెలకొన్న పనులపై ఆరా తీసి వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ పనుల పురోగతిని అడిగి తెలుసుకొని వాటిని సత్వరమే పూర్తిచేయాలని, కొత్త పనులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆయన జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మలక్‌పేట ఈఈ పీర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

సైదాబాద్: పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయ నిధి ఎంతోగాను ఉపయోగ పడుతుందని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. గురువారం పాతబస్తీ ఫంజేషాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలక్‌పేట నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన 56 మందికి రూ. 23 లక్షల 96 వేల చెక్కులను పంపిణీ చేశామని, అదే విధంగా అత్యవసర పరిస్థితిలో ఉన్న ఓ రోగి వైద్య ఖర్చుల నిమిత్తం లక్షల రూపాయల ఎల్‌వోసీ పత్రాలను అందజేసినట్లు ఆయన తెలిపారు. కష్టకాలంలో పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఎంతోగాను ఉపయోగపడుతుందని, అర్హులు దరఖాస్తు చేసుకుంటే వారికి త్వరితగతిన సహాయం అందించే విధంగా తాను కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

పరీక్షలు చేస్తున్న వైద్యులు

వనస్థలిపురం, జనవరి 16 : సాహెబ్‌నగర్‌లోని ఉమారామలింగేశ్వర దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు శిబిరాన్ని నిర్వహించారు. బీఎన్‌రెడ్డినగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే జీవితంలో ఏదైనా సాధించగలుగుతామన్నారు. ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. దేవస్థానం చైర్మన్ ముద్దగౌని సతీశ్‌కుమార్ గౌడ్‌ను అభినందించారు. పలు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఓనస్ దవాఖాన వైద్యులు, సిబ్బంది, దేవస్థానం చైర్మన్ సతీశ్‌కుమార్ గౌడ్, పాలకవర్గ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెలీ పట్నం మహేందర్ రెడ్డి

బడంగ్‌పేట, జనవరి16: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సుమారు రూ. 45 కోట్ల అభివృద్ధి పనులకు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమిషనర్ సరస్వతి ఎమ్మెల్సీ పట్నం మహేదర్ రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రాఘవేంద్ర నగర్‌లో కమ్యూనిటీ హాల్ రూ.65లక్షలు, రాజీవ్ గృహకల్పలో బస్తీ దవాఖానకు రూ.57లక్షలు, బట్టేలు గుట్ట మెట్ల ఏర్పాటుకు రూ.30 లక్షలు, పార్కు అభివృద్ధికి రూ.21.79 లక్షలతో చేపట్టిన పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బట్టేలు గుట్టను ఆహ్లాదకరంగా ఏర్పాటు చేశారన్నారు. పురాతన కట్టడాలను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పెండింగ్ పనులను పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ జ్యోతి, ఏఈ సునీల్ గౌడ్, ఆర్వో వేణుగోపాల్ రెడ్డి, మేనేజర్ నాగేశ్వర్ రావు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ వంకాయల యాదగిరి సుదర్శన్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర మహేశ్వరి జైయింద్, బాలు, మనోహర్ పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

విజేతలకు మెమొంటోను అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ జంగారెడ్డి

కందుకూరు, జనవరి 16 : క్రీడల్లో గెలుపోటములు సహజమని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. కందుకూరు గ్రామంలో నిర్వహించిన కేపీఎల్ విజన్ 6 క్రీడల్లో విజయం సాధించిన జట్టుకు రూ. 25వేలు, రన్నర్ జట్టుకు రూ. 15 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పంతాలు, పట్టింపులకు పోవద్దని తెలిపారు. క్రీడల్లో రాణిస్తే భవిష్యత్ ఉంటుందన్నారు. క్రీడలతో స్నేహ సంబంధాలు ఏర్పాడుతాయని అన్నారు. యువకులు క్రీడలపై ఆసక్తి చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు తాళ్ల కార్తీక్, సురుసాని వీరారెడ్డి,ప్రశాంత్ కుమార్, పాముల కృష్ణ, గాదే కుమార్, జగదీశ్, సురుసాని కృష్ణారెడ్డి, సరికొండ జగన్, ఎడ్ల ఉదయ్ ముదిరాజ్, అజీజ్, శ్రీనివాస్, రాజశేఖర్,ప్రశాంత్, పాండుగౌడ్,శేఖర్,నిర్వాహకులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

వైకుంఠధామాల శుభ్రతకు చర్యలు

పోచారం, జనవరి 16 : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వైకుంఠధా మాల్లో పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి తెలిపారు. గురువారం పోచారంలోని వైకుంఠధామంలో జరుగుతున్న పరిశుభ్రత కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్,అన్నోజిగూడ,నారపల్లి,లక్ష్మీనర్సింహ కాలనీల్లోని వైకుంఠ ధామాల్లో గడ్డి,చిన్న చిన్న మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా తయారయ్యాయన్నారు. వీటన్నింటిని పరిశీలించి శుభ్రపర్చాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. వైకుంఠధామాల్లో విద్యుత్ , నీటి సరఫరా, రోడ్డు, చివరి యాత్రకు వచ్చే ప్రజలకు కూర్చోవడానికి సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రైల్లో దొంగతనం

కాచిగూడ, జనవరి 16: కొంగు రైల్లో బంగారు ఆభరణాలు, దుబాయ్ కరెన్సీని దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. భూపాల్‌కు చెందిన ఉన్నీసా కొంగు రైల్లో కాచిగూడకు వస్తుండగా కాజీపేట రైల్వేస్టేషన్‌లో బ్యాగును చూసుకునేసరికి అందులో 152 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.7 వేల దుబాయ్ కరెన్సీ ఉన్నట్లు. గురువారం కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

చర్లపల్లి పారిశ్రామికవాడలో మహిళలకు కుట్టుమిషన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, రోటరీక్లబ్ ప్రతినిధి, పారిశ్రామికవేత్త బాల్‌రాజుగౌడ్, కార్పొరేటర్లు

చర్లపల్లి, జనవరి 16 : మహిళలు అన్ని రంగాల్లో రాణించి అభివృద్ధి సాధించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చర్లపల్లి డివిజన్ పారిశ్రామికవాడలో రోటరీ క్లబ్ ప్రతినిధి, పారిశ్రామికవేత్త బాల్‌రాజుగౌడ్‌తో కలిసి ఇరవై మంది మహిళలకు ఎమ్మెల్యే కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా పురోగతి సాధించాలన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు,శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నేమూరి మహేశ్‌గౌడ్, ఎంకిరాల నర్సింహ, శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజు, రవిగౌడ్ తోపాటు స్థానికులు, పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

నైట్‌హాల్ట్ బస్సుల్లో డీజిల్ చోరీ

పీర్జాదిగూడ, జనవరి16: ఆర్టీసీ నైట్ హాల్ట్ బస్సుల్లో వరుస డీజిల్ చోరీలు కలవరపెడుతున్నాయి. వివరాల్లోకి వెలితే... ఉప్పల్-ప్రతాపసింగారం రూటులో నడుస్తున్న ఆర్టీసీ ఉప్పల్ డిపోకు చెందిన నాలుగు బస్సులు రోజూ మాదిరిగానే బుధవారం ప్రతాపసింగారంలో నైట్‌హాల్ట్ ఉన్నది. తిరిగి గురువారం తెల్లవారుజామున ఉప్పల్ వెళ్లేందుకు రెండు బస్సులను డ్రైవర్లు ఇంజిన్ స్టార్ట్ చేయగా కాలేదు. వెళ్లి చూడగా డీజిల్ చోరీకి గురైందని తెలుసుకున్నారు. వెంటనే ఆర్టీసీ అధికారులు, మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 5న జరిగిన డీజిల్ దొంగతనం మరువకు ముందే మళ్లీ డీజిల్ చోరీ జరగడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తా: కార్పొరేటర్

అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు

చర్లపల్లి, జనవరి 16 : డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. గురువారం రెడ్డికాలనీలో కాప్రా సర్కిల్ మేనేజర్ లోకేశ్‌కుమార్, వివిధ విభాగాల అధికారులతో కార్పొరేటర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని పార్కులను అభివృద్ధి చేశామని, వాటిని అందుబాటుల్లోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. సమావేశంలో డివిజన్ సూపర్‌వైజర్ నరేశ్, నాయకులు బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, ప్రభుగౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతు భరోసాకే భూముల పరిశీలన

ప్రేమవతిపేటలో మ్యాప్‌తో పొలాలను పరిశీలిస్తున్న అధికారులు

బండ్లగూడ,జనవరి 16 :రాజేంద్రనగర్ మండల కేంద్రంలో రైతు భరోసా సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గురువారం రాజేంద్రనగర్ మండల తహసీల్దార్ రాములుతో కలిసి జిల్లా వ్యవసాయ అధికారి నరసింహరావు,అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అధికారిని లీనా, ఏవో కవిత తదితరులు కలిసి ప్రేమవతి పేట గ్రామంలో పంట పొలాలను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులను వారు పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నరసింహ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల అనుసారంగా సాగుకు పనికొచ్చే భూములకు రైతు భరోసా ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అభివృద్ధికి సహకరించాలి

14వ వార్డు ఇంద్రారెడ్డి కాలనీలో కమ్యునిటీహాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, తదితరులు

శంషాబాద్ రూరల్, జనవరి 16 : అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ కోరారు. గురువారం శంషాబాద్ మున్సిపాలిటీ లోని 14 వార్డు ఇంద్రారెడ్డికాలనీలో రూ.70 లక్షలతో నూతనంగా నిర్మాణం చేపట్టి కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు. శంషాబాద్ మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు రూ. 200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ బండిగోపాల్, మాజీ సర్పంచ్ గణేష్‌గుప్త, కమిషనర్ సుమన్‌రావు, కౌన్సిలర్లు అజెయ్, జాంగీర్‌ఖాన్, ఆయిల్‌కుమార్, చెన్నం అశోక్,మేకల వెంకటేశ్, భారతమ్మ, దూడల వెంకటేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సంతోష్‌గౌడ్, వెంకటేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్

గండిగూడలో సర్వేను తనిఖీ చేస్తున్న అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్, తదితరులు

శంషాబాద్ రూరల్, జనవరి 16 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడం కోసమే క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ తెలిపారు. గురువారం శంషాబాద్ మున్సిపాలిటీలోని గండిగూడ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ రవీందర్ దత్, మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు,ఆర్ఐ కృష్ణలతో పాటు పలువురు అధికారులు ఉన్నారు.

నేడు రైతు దీక్ష

బండ్లగూడ, జనవరి 16 : రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో రైతులకు మద్దతుగా నేడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే రైతు దీక్షకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజు తెలిపారు.గురువారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసాలను వివరించి వారి తరుపున దీక్ష చేపడుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజక వర్గం నుంచి ప్రతి నాయకుడు కార్యకర్త తమ వంతు కర్తవ్యంగా రావాలని పిలుపునిచ్చారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

శంషాబాద్ రూరల్, జనవరి 16 : నేడు శంషాబాద్ పట్టణంలోని మధురానగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ షేక్‌బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మధురానగర్‌కాలనీ, శ్రీనివాసకాలనీ, రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో విద్యుత్ తీగల మరమ్మతులతో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. దీంతో పాటు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివేకానంద నగర్ కాలనీలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వివరించారు. శంషాబాద్ మండలంలోని మల్కారం ఫీడర్ పరిధిలోని మల్కారం, నానాజీపూర్, రాయన్నగూడ, కవేలిగూడ, రామంజాపూర్, బోరిగూడ గ్రామాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని కోరారు.

వృద్ధుడు అదృశ్యం

లక్ష్మయ్య(ఫైల్)

పీర్జాదిగూడ, జనవరి 16: మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వృద్ధుడు అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం కాసర్లపాడు గ్రామానికి చెందిన జువ్వి లక్ష్మయ్య (65) భార్యతో కలిసి వారం రోజుల క్రితం మేడిపల్లి కమలానగర్‌లో నివాసం ఉంటున్న కూతురు ఇంటికి వచ్చారు. ఈనెల 13న మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకెళ్లిన లక్ష్మయ్య తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో గురువారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాంకేతిక విప్లవంలో విద్యార్థులను భాగస్వాములను చేయాలి

గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న బాసిస్ అసిస్టెంట్ డైరెక్టర్ గిరిశ్‌కుమార్

కీసర, జనవరి 16 : ప్రపంచంలో సాంకేతిక విప్లవం కొనసాగుతుందని, ఇందులో విద్యార్థులను సారథులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కళాశాలలపైనే ఉందని బాసిస్ అసిస్టెంట్ డైరెక్టర్ గిరిశ్‌కుమార్ తెలిపారు. కీసర మండలం చీర్యాల్‌లోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో నేషనల్ స్టార్టప్ డేలో భాగంగా 'ఉద్యమోత్సవ్-2025' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిశ్‌కుమార్ మాట్లాడుతూ.. పెట్టుబడుదారులు విద్యార్థుల మధ్య వారిధిగా ఉండి అంకుర్ సంస్థల ఏర్పాటుకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్‌లో ఇంజినీరింగ్ విద్యార్థుల పాత్ర కీలకంగా మారే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు వారు ఎంచుకున్న రంగాల్లో చక్కటి ప్రతిభను కనబరచాలన్నారు. కార్యక్రమంలో ఐఐటీహెచ్ డాక్టర్ మల్లారెడ్డి, డాక్టర్ సూర్యకుమార్, కళాశాల చైర్మన్ రవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ హరిశ్చందర్‌రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఉదయ్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సాగర్, డాక్టర్ నీరజరాణి పాల్గొన్నారు.

చట్టాల అమలుకు కృషి చేయాలి

నాంపల్లి క్రిమినల్ కోర్టులు: మానసిక దివ్యాంగులు గా బాధపడుతున్న పిల్లలతో పాటు పెద్దలకు అనువైన చట్టాలను అమలు చేసేందుకు కృషి చేయాలని విశ్రాంతి జడ్జి జాన్సన్ కోరారు. మానసిక దివ్యాంగులకు కావల్సిన సహాయ సహకారాల్ని అందించాలన్నారు. హైదరాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు అందించే సర్టిఫికెట్ల ఆధారంగా కేసులను నమోదు చేయాలని అధికారులకు సూచించాలన్నారు.

సర్వే 60శాతం పూర్తి

అంబర్‌పేట, జనవరి 16: ఇందిరమ్మ ఇండ్ల సర్వే అంబర్‌పేట సర్కిల్‌లో ఇంకా కొనసాగుతూనే ఉంది. క్షేత్రస్థాయిలో ఉన్న సర్వేయర్లు వివరాలను సేకరిస్తున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో ప్రతిదీ ఎంట్రీ చేస్తున్నారు. ఇప్పటి వరకు సర్కిల్ పరిధిలో 61.50 శాతం సర్వే పూర్తయింది. ఇండ్లులేని పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సర్వేను చేపట్టింది. ఇండ్లకోసం ప్రభుత్వానికి ప్రజాపాలన కార్యక్రమంలో అంబర్‌పేట సర్కిల్‌లో మొత్తం 44,545 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తుల సర్వే సర్కిల్‌లో డిసెంబర్ 21 నుంచి మొదలైంది. మొదట్లో నలుగురే సర్వే చేసేవారు. తర్వాత 80 మందిని సర్వే కోసం ప్రత్యేక యాప్‌ను ఇచ్చి నియమించారు. వారు సర్వే చేస్తున్నారు. వచ్చిన దరఖాస్తుల్లో ఇప్పటి వరకు సర్కిల్‌లో 27,393 దరఖాస్తుల సర్వే జరిగింది. అంటే 61.50 శాతం సర్వే పూర్తయింది. వరుసగా సంక్రాంతి సెలవులు రావడంతో సర్వేకు బ్రేక్ పడింది. మళ్లీ గురువారం ఈ సర్వే ప్రారంభమైంది. సర్కిల్‌లోని హిమాయత్‌నగర్ డివిజన్‌లో మొత్తం 4871 దరఖాస్తులు రాగా, 3414 దరఖాస్తుల సర్వే జరిగింది. అంటే 70 శాతం సర్వే పూర్తయింది. కాచిగూడ డివిజన్‌లో మొత్తం దరఖాస్తులు 6,371 దరఖాస్తులకు గానూ 3,334(52.33 శాతం) దరఖాస్తుల సర్వే జరిగింది. నల్లకుంట డివిజన్‌లో 5,982 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 3,291(55.02) దరఖాస్తుల సర్వే పూర్తయింది. గోల్నాక డివిజన్‌కు సంబంధించి మొత్తం 9,126 దరఖాస్తులు రాగా, 5,899(64.64) దరఖాస్తుల సర్వే పూర్తయింది. అంబర్‌పేట డివిజన్‌లో మొత్తం 11,308 దరఖాస్తులు రాగా, 7,613(67.32 శాతం) సర్వే పూర్తయింది.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

శంషాబాద్ రూరల్, జనవరి 16 : నేడు శంషాబాద్ పట్టణంలోని మధురానగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ షేక్‌బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మధురానగర్‌కాలనీ, శ్రీనివాసకాలనీ, రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో విద్యుత్ తీగల మరమ్మతులతో పాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ సరఫర